**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 04.10.2021

# రైతులను కారుతో తొక్కించి చంపిన

## బీజేపీ మంత్రులు పూర్తి బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలి

మూడు వ్యవసాయ నల్లచట్టాలను ఉపసంహరించుకోవాలని, ఎంఎస్పీ చట్టం చేయాలని రైతులు గత 10 నెలలకు పైగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా 650 మంది రైతుల ప్రాణాలను బలితీసుకున్నది. నిన్న ఉత్తరప్రదేశ్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతుల మీద కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి తనయుడు ఆశీష్‌మిశ్రా మరియు యూపీ ఉపముఖ్యమంత్రి కాల్పులు జరిపి, కారుతో తొక్కించి నల్గురు రైతులను బలితీసుకున్నారు. ఆ తర్వాత సృష్టించిన ఘర్షణలో మరో నల్గురు మరణించారు. అనేకమంది క్షతగాత్రులయ్యారు. నామమాత్రపు ఎక్స్‌గ్రేషియో ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదు. మొత్తం ఎనిమిది మంది మరణానికి కారణమైన యూపీ ఉపముఖ్యమంత్రి, కేంద్ర హెూంశాఖా సహాయమంత్రి పూర్తి బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

గత నెలలో హర్యానాలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీఛార్జీ జరపగా ఒక రైతు మరణించారు. దీనిపై హర్యాన ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల మంది వాలంటీర్స్ తయారై రైతులపై దాడి చేయాలని ప్రోత్సహిస్తూ మాట్లాడడం చూస్తే బీజేపీ రైతులపై చేస్తున్న కుట్రలను బట్టబయలు చేస్తున్నది. రైతుల మరణాలకు కారణమైన ఇద్దరు మంత్రులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకుని రైతుల ఆందోళనను విరమింపజేయాలని సీపీఐ(ఎం) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి